### జగన్‌పై సోము వీర్రాజు
# సంచలన వ్యాఖ్యలు



**విశాఖ, మార్చి 23(నినాదం న్యూస్) :** వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిపై బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ.. కూటమి లక్ష్యం వైఎస్సార్‌సీపీ ఖాళీ చేయడమేనని.. జగన్ పార్టీకి 20 శాతం ఓట్లు కూడా రాకుండా చూస్తామన్నారు. మళ్ళీ సిఎం అవుతానని జగన్ కలలు కంటున్నారని.. అధికారులను బెదిరిస్తున్నారని మండిపడ్డారు. ఏపిలో ప్రతిపక్ష నాయకుడు శాసన సభకు వెళ్ళడం లేదని, ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హోదా కావాలని జగన్ కోరుతున్నారని.. 2014లో వైఎస్సార్‌సీపీకి ప్రతిపక్ష హోదా ఇస్తే జగన్ సభకు వెళ్ళలేదని అన్నారు. 2024లో ప్రజలు వైఎస్సార్‌సీపీకి ప్రతి పక్ష హోదా ఇవ్వలేదని.. ప్రతి పక్ష హోదా ఇస్తేనే సభకు వస్తానని అనడం విడ్డూరంగా ఉందన్నారు. జగన్‌ది రెండు నాల్కుల ధోరణి అని సోము వీర్రాజు విమర్శించారు. అలాగే బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌పై ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఫైర్ అయ్యారు. ఆయన రాత్రి పూట సరిగా నిద్ర పోవడంలేదని, కేసీఆర్ తన కుమార్తె కవిత, కుమారుడు కేటీఆర్, మేనల్లుడు హరీష్ రావుల కోసం ఆలోచిస్తున్నారని, వారి కుటుంబం మాత్రమే అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నారని అన్నారు. కేసీఆర్ తెలంగాణ ప్రజలకు కళ్లబ్లొ కబుర్లు చెప్పి పదేళ్లు తెలంగాణను పాలించారుని సోము వీర్రాజు ఆరోపించారు. ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎవ్వరు చేయలేనంత నాశనం జగన్మోహన్ రెడ్డి ఏపీ రాష్ట్రానికి చేశారని, అన్నీ విధాలుగా రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్‌ను ప్రజలు దూరం పెట్టాలని బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ప్రజలకు పిలుపిచ్చారు. ఆసెంబ్లీలో వైసీపీ దూరగతాలను, అక్రమాలను బయటపెట్టామన్నారు. ఆసెంబ్లీలో ఎమ్మెల్యేలకు స్పోర్ట్స్, సాంస్కృతిక కార్యక్రమాలు చాలా అత్యుత్సాహంగా నిర్వహించారన్నారు. జగన్ హాయాంలో సిఎం రిలిఫ్ ఫండ్ పూర్తి స్థాయిలో ఎవరికి అందలేదని ఆరోపించారు. ఈరోజు ఉత్తర నియోజకవర్గంలో సిఎం రిలిఫ్ ఫండ్ చెక్కులు పంపిణి చేస్తున్నామన్నారు. టిడ్కో ఇళ్లను దూర్మర్గపు వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిందని, ఇప్పుడు ఆ భారం లబ్దిదారుల మీద పడుతోందన్నారు. ఒక సెంటూ పనికిరాని భూములు పేదలకు కేటాయించారని, ఆ సైటు వద్దని చెప్తే, తిరిగి రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవిస్తామని విష్ణుకుమార్ రాజు అన్నారు. **మాధవ్ కామెంట్స్...** బీజేపీ మాజీ ఎమ్మెల్సీ మాధవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వివిధ పార్టీల నేతలు బీజేపీలో చేరడం పరిపాటి అయిందన్నారు. ఆదారి ఆనంద్ బీజేపీలో చేరడం శుభపరిణామమన్నారు. దేశ వ్యాప్తంగా నరేంద్రమోదీ పేరు మారుమ్రోగుతుందని, మోదీ నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందన్నారు. త్వరలో విశాఖలో బీజేపీ పార్టీలో చేరికలు ఉంటాయని మాధవ్ అన్నారు.

# ఆయనకు నాపై చాలా కోపం ఎందుకో తెలియదు



**గుంటూరు, మార్చి 23(నినాదం న్యూస్) :** కూటమి ప్రభుత్వంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని మాజీ మంత్రి, వైసీపీ నేత విడదల రజిని ఆరోపించారు. రెడ్‌బుక్‌లో తనను టార్గెట్ చేశారన్నారు.అందులో భాగంగానే తనపై అక్రమ కేసు పెట్టారని విమర్శించారు. తనపై ఫిర్యాదు చేసిన వారిని తానెప్పుడూ చూడలేదని చెప్పారు. తనపై ఏసీబీ కేసు నమోదు చేయడంతో.. ఆదివారం గుంటూరులో మాజీ మంత్రి విడదల రజినీ స్పందించారు. ఆ క్రమంలో ఆమె మాట్లాడుతూ.. తానంటే నరసరావుపేట ఎంపీ ఎల్ శ్రీకృష్ణదేవరాయులకు చాలా కోపమని తెలిపారు. అది ఎందుకో తెలియదన్నారు. ఆ ఎంపీ ఆదేశాలతోనే తనపై కేసు పెట్టారని వివరించారు. తనను, తన కుటుంబాన్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రెడ్‌బుక్ పాలనలో భాగంగానే తనపై ఈ అక్రమ కేసు పెట్టారన్నారు. తనపై కేసు పెట్టిన వారు టీడీపీకి చెందిన వారేనని విడదల రజిని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తాను ఏ తప్పు చేయకపోయినా.. తనన ఇబ్బంది పెడుతున్నారన్నారు వైసీపీలో ఉన్నప్పటి నుంచి శ్రీకృష్ణదేవరాయకులకు తనపై కక్ష ఉందని గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎంపీగా శ్రీకృష్ణదేవరాయలు ఉన్నారని తెలిపారు. ఒక మహిళా ఎమ్మెల్యే కాల్ డేటా అడిగారని చెప్పారు. తనపై విజిలెన్స్ విచారణ చేయడానికి తానేం తప్పు చేశానని కూటమి ప్రభుత్వాన్ని వైసీపీ నేత, మాజీ మంత్రి విడదల రజినీ ప్రశ్నించారు. 2019 ఎన్నికలకు కొద్ది రోజుల ముందు విడదల రజిని వైసీపీలో చేరారు. అనంతరం చిలకలూరిపేట నుంచి ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచి.. గెలిచారు. అనంతరం వైఎస్ జగన్ కేబినెట్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ఆమె బాధ్యతలు చేపట్టారు. అయితే 2019 సార్వత్రిక ఎన్నికల్లో నరసరావుపేట నుంచి వైసీపీ అభ్యర్థిగా లావు శ్రీకృష్ణదేవరాయలు గెలిచారు. చిలకలూరిపేట ఎమ్మెల్యే విడదల రజిని.. ఆయన లోక్‌సభ పరిధిలోకి వస్తుంది. కానీ ఎమ్మెల్యేగా, మంత్రిగా విడదల రజినీ ఏ రోజు.. లోక్ సభ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయులను పట్టించుకోలేదు. సరికదా.. పల్నాడు జిల్లాలో విడదల రజిని వర్గం ఒకటి హల్ చల్ చేసేదనే ఓ చర్చ సైతం గతంలో సాగింది. సదరు వర్గం.. జిల్లాలో ఎవరినైనా ఐ డొంట్ కేర్ అన్నట్లుగా వ్యవహరించేది. దీంతో ఈ వ్యవహారం కాస్తా పార్టీ అధినేత, నాటి సీఎం వైఎస్ జగన్‌తోపాటు సకల శాఖల మంత్రి సజ్జల రామకృష్ణా రెడ్డి చేరింది. వారు సైతం విడదల రజినికి మద్దతుగా మాట్లాడడంతో.. పలువురు నేతలు పార్టీ వీడేందుకు సిద్ధమయ్యారనే ఓ ప్రచారం సాగింది. అందులోభాగంగా లావు శ్రీకృష్ణదేవరాయులు గత ఎన్నికలకు ముందే వైసీపీ గుడ్ బై చెప్పి..టీడీపీలో చేరారు. తాజాగా మర్రి రాజశేఖర్ సైతం వైసీపీకి రాజీనామా చేశారు. ఆయన రాజీనామా చేసిన అనంతరం ఆయన పట్ల వైసీపీ అధినేత వైఎస్ జగన్ వ్యవహరించిన వైఖరిని మీడియా ఎదుట ఎండగట్టిన సంగతి అందరికి తెలిసిందే.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జన్మదిన వేడుకలు



**భీమదేవరపల్లి మార్చి 23 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద ఆదివారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నార్లగిరి ప్రీతం జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జల రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకునిగా తన రాజకీయ జీవితం మొదలుపెట్టి నేడు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా ఎదిగిన ఆయన మరెన్నో పదవులు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల అనిల్ యాదవ్, ముల్కనూర్ మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య,హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి కాంతారావు, చిట్కురి అనిల్, రోడ్డ అజయ్, డాక్టర్ ఎదులపురం తిరుపతి, మాడుగుల చింటూ, మాడుగుల గోపి, మహిళ నాయకురాలు సుహాసిని, అంబాల రాజ్ కుమార్, నితిన్, కిరణ్, భరత్, రాజేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్వాస కోశ క్యాన్సర్లపై అంతర్జాతీయ సదస్సు





**హైదరాబాద్, మార్చి 23(నినాదం న్యూస్) :** యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, హైటెక్ సిటీ ఆధ్యర్యంలో ఇబస్ (ఎండో బ్రాంకియల్ అల్ట్రాసౌండ్) లంగ్ క్యాన్సర్ల పై ఏర్పాటయిన అంతర్జాతీయ శిక్షణ సదస్సు, లైవ్ వర్క్ షాప్ నేడు హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్ లో ప్రారంభమైంది. యశోద హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డా. జి. ఎస్. రావు ముఖ్య అతిథిగా ఈ అంతర్జాతీయ సదస్సును ప్రారంభించారు. ఈ అత్యాధునిక లంగ్ క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ చికిత్స ప్రక్రియలకు సంబంధించి దేశంలోని ప్రధాన పల్మనాలజిస్ట్(శ్వాసకోశవ్యాధుల నిపుణుల)కు ఉన్నతస్థాయి శిక్షణ ఇచ్చేందుకుగాను 'ఇబస్ – మాస్టర్ క్లాస్' పేరిట యశోద హాస్పిటల్స్–హైటెక్ సిటీ లోని ఇంట్రవెన్షనల్ పల్మొనాలజీ విభాగం దీనిని ఏర్పాటుచేసింది. లంగ్ క్యాన్సర్ ను తొలిదశలోనే గుర్తించి, నిర్ధారించే అద్వితీయ చికిత్సగా అంతర్జాతీయంగా ఎంతో గుర్తింపు పొందుతున్న "ఇబస్" ఈ చికిత్సా ప్రక్రియ మనదేశంలోని అతికొద్ది అత్యాధునిక వైద్యకేంద్రాలలో మాత్రమే అందుబాటులోకి వచ్చింది. ఎండో బ్రాంకియల్ అల్ట్రాసౌండ్ (ఇబస్)కి సంబంధించి మనదేశంలో అగ్రగామిగా ఉన్న యశోద హాస్పిటల్స్ దేశవ్యాప్తంగా ఉన్న పల్మొనాలజిస్టులకు శిక్షణ ఇవ్వాల్సిన అవసరం దృష్ట్యా అంతర్జాతీయ ప్రముఖ పల్మనాలజిస్టులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ శిక్షణా కార్యక్రమంలో పల్మనాలజిస్టులు వినూత్న చికిత్సా ప్రక్రియ అయిన ఇబస్ గూర్చి సమగ్రంగా తెలుసుకోవటమే కాకుండా లంగ్ క్యాన్సర్ చికిత్సలో అధునాతన చికిత్సా విదానాలు అమలుచేయటంలో అనుభవం పొందుతారు, అని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన యశోద గ్రూప్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్. జి. ఎస్. రావు తెలిపారు. ఈ సందర్భంగా యశోద హాస్పిటల్స్–హైటెక్ సిటీ, సీనియర్ పల్మనాలజీ వైద్య నిపుణులు డాక్టర్. వి. నాగార్జున మాటూరు మాట్లాడుతూ, మన దేశంలో పురుషుల మరణాలకు కారణమవుతున్నకాన్సర్లలో ఊపిరితిత్తుల కాన్సర్ రెండో స్థానంలో ఉంది. దేశంలో ఏటా నమోదయ్యే కాన్సర్ కేసులలో 7 శాతం కేసులకు, కాన్సర్ మరణాలలో 10 శాతానికి కారణమవుతున్నది శ్వాసకోశాల కాన్సర్లే. జనాభాలోని ప్రతీ లక్షమందిలో సుమారు 30 మంది ఈ వ్యాధి బారి పడుతున్నట్లు అంచనా. శ్వాసకోశాలకు సంబంధించిన వ్యాధులు, ప్రత్యేకించి కాన్సర్లు – ప్రమాదకరమైన ఇన్ఫెక్షన్లను నిర్ధారించే పరీక్షలు కష్టతరంగా, వ్యాధిగ్రస్థులకు తీవ్ర అసౌకర్యంగా ఉంటూ వచ్చాయి. ఇటువంటి తీవ్రమైన, ప్రాణాంతకమైన వ్యాధులను వీలైనంత వేగంగా, గుర్తించేందుకు ఎండో బ్రాంఖియల్ అల్ట్రాసౌండ్ 'ఇబస్' తో పరిష్కారం లభిస్తుంది. "ఇబస్ విధానంలో రోగి శరీరంపైన ఎటువంటి గాటుపెట్టవలసిన అవసరం ఉండదు. దీనిలో డాక్టర్ బ్రాంఖోస్కోప్ ను నోటి గుండా పంపించటం ద్వారా లింఫ్ నోడ్స్ కూ సంబంధించిన నీడిల్ బయాప్సీ చేయగలుగుతారు. ఇబస్ కోసం అల్ట్రాసౌండ్ ప్రాసెసర్, ఫైన్ గేజ్ అస్పిరేషన్ నీడిల్తో కూడిన ప్రత్యేకమైన ఎండోస్కోపును పేషెంట్ శ్వాసనాళం ద్వారా పంపిస్తారు. అల్ట్రాసౌండ్ వల్ల శ్వాస మార్గాలు, రక్తనాళాలు, శ్వసకోశాలు, లింఫ్ నోడ్స్ యధాతథ చిత్రాలను చూస్తూ డాక్టర్లు పరిస్థితిని అంచనావేయగలుగుతారు. ఊపిరితిత్తులు, లింఫ్ నోడ్స్ కు సంబంధించిన సమస్యలను దీని ద్వారా ఖచ్చితంగా గుర్తించటం సాధ్యపడుతుందని" యశోద హాస్పిటల్స్ సీనియర్ పల్మనాలజిస్ట్ డాక్టర్. వి. నాగార్జున మాటూరు తెలియజేసారు. ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా 500 మందికి పైగా పల్మోనాలజిస్టులు హాజరయ్యారు. దేశవ్యాప్తంగా ఉన్న ఐదు వందలమందికి పైగా అధ్యాపకులు, అంతర్జాతీయ నిపుణులు కూడా ఈ కార్యక్రమంలో కీలక ఉపన్యాసాలు ఇచ్చారు.

# ఆర్టీసీ డిపోలో నిర్లక్ష్యం పరాకాష్ట

- విద్యార్థుల జీవితాలతో చెలగాటం
- తృటిలో తప్పిన పరీక్షల గండం







**మణుగూరు మార్చి 23( నినాదం న్యూస్) :** టిఎస్ఆర్టిసి నియమ నిబంధనలకు పెట్టింది పేరుగా. సమయపాలన ప్రజాసేవ గా చెప్పుకునే ఆర్టీసీ సంస్థ లో నిర్లక్ష్యం పరాకాష్టికి చేరింది. సిబ్బంది నిర్లక్ష్యం పనితీరుతో ఎస్ఎస్సి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడి గురుకుల విద్యార్థులకు తృటిలో పరీక్షల గండం తప్పింది. ఈ సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు టిఎస్ఆర్టిసి డిపోలో చోటుచేసుకుంది. మణుగూరులో అతిపెద్ద గురుకుల పాఠశాల లో విద్యార్థులు సుమారు 600 మంది విద్యను అభ్యసిస్తూ ఉంటారు. ఇటీవల ఈ పాఠశాలలో ఎస్ ఎస్ సి విద్యార్థులు సుమారు 42 మంది పరీక్షల్లో పాల్గొనేందుకు ప్రతినిత్యం మణుగూరు లో ఉన్న జడ్పీఎస్ఎస్ స్కూలు, మరియు పీవీ కాలనీలో ఉన్న సింగరేణి స్కూల్లో విద్యార్థులు ఎస్ఎస్సి పరీక్షలు రాస్తూ ఉంటారు. ఇందు నిమిత్తం విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు తరలించేందుకు గురుకుల పాఠశాల యాజమాన్యం మణుగూరు టిఎస్ఆర్టిసి డిపో అధికారులను సంప్రదించింది. ఎస్ఎస్సి పరీక్షలు అయిపోయేంతవరకు విద్యార్థులను తీసుకుపోయి తీసుకువచ్చేందుకు కాంట్రాక్టర్ పద్ధతిలో బస్సును అద్దెకు తీసుకున్నారు. ప్రతిరోజు ఆ బస్సు ఉదయం ఎనిమిదిన్నర గంటలకు డిపో నుండి గురుకుల పాఠశాలకి చేరుకుంటుంది. కానీ శనివారం రోజు ఆ బస్సు సిబ్బంది నిర్లక్ష్యం వలన బస్సు 9 గంటల 15 నిమిషాలకు గురుకుల పాఠశాలకు చేరుకుంది. 8:30 గంటలకు రావలసిన బస్సు 9:15 నిమిషాలకి బస్సు వస్తుందని ఊహించని గురుకుల పాఠశాల సిబ్బంది ప్రధానోపాధ్యాయురాలు రాణి ఆందోళనకి గురయ్యారు. ఎస్ఎస్సి పరీక్షల టైం 9:30 గంటలకు పరీక్షలకు ప్రారంభం అవుతూ ఉంటాయి. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు అర్ధగంట ముందే చేరుకోవాల్సిన నిబంధన లు ఉన్నాయి. ఆర్టీసీ నిర్లక్ష్యం సిబ్బంది తప్పిదం వలన బస్సు రాకను ప్రయత్నాన్ని ఉపసంహరించుకొని, గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణి ఆటో రిక్షాలను మాట్లాడుకుని విద్యార్థులను హుటాహుటిన పరీక్ష కేంద్రాలకు తరలించింది. అప్పటికే సమయం తొమ్మిది గంటలు 25 నిమిషాలు అయినట్లు ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. మరో ఐదు నిమిషాలు ఆలస్యం జరిగి ఉంటే 42 మంది విద్యార్థులు ఎస్ఎస్సి పరీక్షలకు హాజరు కాకుండా ఉండేవారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. సమయపాలనకు పంచివాలిటీకి పెట్టింది పేరుగా ఆర్టీసీ అందిస్తున్న సేవలు గుర్తించి ఆర్టీసీ బస్సును కాంట్రాక్టు గా తీసుకోవడం జరిగినట్లు ప్రధాన ఉపాధ్యాయురాలు పేర్కొన్నారు. ఆర్టీసీ సిబ్బంది ఇంత పెద్ద ఎత్తులో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన విద్యార్థులకు పరీక్ష గండం తప్పిందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని ప్రధానుపాధ్యాయురాలు స్థానిక డిపో మేనేజర్ ని సంప్రదింపులు జరుపగా, జరిగిన విషయానికి చింతిస్తూ ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకుంటున్నట్లు డిపో మేనేజరు అన్నట్లు ఆమె పేర్కొన్నారు. మీకు ఆటోలకైనా చార్జీ డబ్బులు మా సిబ్బంది ద్వారా ఇప్పిస్తామని డిపో మేనేజర్ హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఆర్టీసీ సిబ్బంది అధికారులు నిర్లక్ష్యం వలన మా పాఠశాలలో 42 మంది విద్యార్థులు భవిష్యత్తు ఎస్ఎస్సి పరీక్షల్లో అంధకారం అయ్యే పరిస్థితిలో ఆసన్నమైనట్లు ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ సిబ్బంది వల్ల జరిగిన నిర్లక్ష్యం విద్యార్థులు పరీక్షా కేంద్రాల్లోకి వెళ్లకుండా ఉంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉండేదని దీనికి ఎవరు బాధ్యత వహించాలని ఆమె ఆర్టీసీ అధికారులను ప్రశ్నిస్తుంది. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులను తరలించేటప్పుడు ఆర్టీసీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టకపోవడం వలన ఇటువంటి పరిస్థితులు దాపరించినట్లు ఆమె తీవ్రంగా విమర్శించారు. ఇటువంటి సంఘటనలతో ఆర్టీసీ ఇమేజ్ కూడా దెబ్బతినే ప్రమాదం ఉన్నట్లు పాఠశాల సిబ్బంది విమర్శిస్తున్నారు. మణుగూరు డిపో మేనేజర్ వివరణ కోరగా పాఠశాలలో విద్యార్థులను తరలించేందుకు బస్సును కాంట్రాక్టు తీసుకున్న విషయం వాస్తవమేనని ఆయన అంగీకరించారు. శనివారం రోజు వారికి ఇచ్చిన టైం కంటే 15 నిమిషాలే ఆలస్యం అయినట్లు ఆయన పేర్కొన్నారు. ఆలస్యానికి కారణమైన బస్సు డ్రైవరు డిపో సూపర్వైజర్ అసిస్టెంట్ మేనేజర్ పై చార్జిషీట్ దాఖలు చేసి వివరణ కోరినట్టు ఆయన పేర్కొన్నారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేపడుతున్నట్లు మణుగూరు డిపో మేనేజర్ శ్యామసుందర్ పేర్కొన్నారు.

### సన్న బియ్యం పంపిణీతో
# రేషన్ దందాకు చెక్

- మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి సాక్షిగా.. ఉగాది నుండి పంపిణీ



**కోదాడ, నినాదం:** కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సంవత్సరకాలం అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది.ఉగాది పండుగ రోజున సూర్యాపేట జిల్లాలోని మట్టపల్లి ఆలయంలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ సన్న బియ్యం పథకం ప్రారంభం కానుంది.ఈ పథకం ద్వారా ప్రతి నేల దాదాపు 2 కోట్ల మందికి పైగా లబ్దిదారులు.. ఒక్కొక్కరికి 6 కేజీల సన్నబియ్యం అందుకోనున్నారు. ఈ నెల 30 ఉగాది రోజు సీఎం ప్రారంభించగా.. ఏప్రిల్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని రేషన్ షాపుల్లో.. రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు ఈ సన్నబియ్యం ఇవ్వనున్నారు. దీంతో పేద ప్రజల ఆకలి బాధలు తీర్చనున్నారు.

నిత్యవసర ధరలు పెరగటంతో సామాన్యులకు బతుకు గడవటం కష్టమవుతుంది...రెండేళ్ల కిందట మార్కెట్ లో కనీసం రూ.40 పైన,సన్న బియ్యం కనీసం రూ.60 చేరింది. పేద, మధ్యతరగతి ప్రజలు కొనలేని పరిస్థితి నెలకొంది. చాలా మంది చౌకధరల దుకాణం పంపిణీ చేసే దొడ్డు రకాలను వ్యాపారులకు విక్రయించి అధిక ధరలు వెచ్చించి బహిరంగ మార్కెట్ లో సన్న రకాలను కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం నిర్ణయం వారికి మేలు చేసేలా ఉంది.

**ఒక్కొక్కరికి 6 కిలోలు....**
సూర్యాపేట జిల్లాలో మొత్తం 609 రేషన్ దుకాణాలు ఉన్నాయి. 3,15,180 రేషన్‌కార్డులు ఉన్నాయి. అందులో 2,96,359 ఆహారభద్రత కార్డులు కాగా, 18,773 అంత్యోదయ కార్డులు, 48 అన్నపూర్ణ కార్డులు ఉన్నాయి. వీరికి ప్రభుత్వం నెలకు 59,527.79 క్వింటాళ్ల బియ్యాన్ని పంపిణీ చేస్తోంది. ప్రభుత్వం కొత్త కార్డులు మంజూరుచేస్తే లబ్ధిదారుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేసేందుకు సిద్ధమైన తరుణంలో కొత్త రేషన్ కార్డులు వస్తే బాగుంటుందని జిల్లా వ్యాప్తంగా చాలామంది ఆశగా ఎదురుచూస్తున్నారు.ప్రభుత్వం ఇప్పటికే అంగన్వాడీ కేంద్రాలకు పాఠశాలలకు వసతి గృహాలకు సన్న బియ్యం ను అందిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కో లబ్ధిదారుడు కి కేంద్రం 5 కిలోలు రాష్ట్ర సర్కార్ కిలో కలిపి ఉచితంగా అందించారు. దొడ్డు రకం వాటిని మధ్య తరగతి ప్రజలు తినటానికి ఇష్టపడటం లేదు. నిరుపేదలు మాత్రమే వినియోగిస్తున్నారు. తినని వారు రేషన్ దందా చేసే వ్యాపారులకు కిలో కు రూ.10 చొప్పున విక్రయిస్తున్నారు. దందా చేసే వ్యాపారులు ఇతర రాష్ట్రాలకు లిక్కర్ తయారీ కి, కోళ్ల దాణా కు విక్రయిస్తూ.. సొమ్ము చేసుకుంటున్నారు.

**నాణ్యత లేకుంటే... ప్రయోజనం సున్నా...**
వసతి గృహాలలో బోజనం నాణ్యత లేదంటూ విమర్శలు వస్తున్నాయి. వాటిలో కలపాల్సిన పోషక విలువలు సరైన మోతాదులో కలపటంలేదని తెలిసింది. ఇది పక్కాగా జరగాలి. గత ప్రభుత్వం హాయంలో పంపిణీ చేసిన సన్న బియ్యం అనుభవాలు చూస్తే నాణ్యత పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరముంది. కొన్ని చోట్ల నూకలు, తౌడు రావ టంతో వినియోగదారులు ఇబ్బందులు పడ్డారు. కొన్ని సార్లు నాణ్యత లేకపోవటంతో లబ్ధిదారులు తినటానికి ఆసక్తి చూపటం లేదు. నాణ్యతగా పంపిణీ చేసిన ప్రాంతాలలో అధికమంది వాడుకుంటున్నారు.

**రేషన్ దందా కు చెక్....**
రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడంతో బ్లాక్ మార్కెట్కు వెళ్తున్న రేషన్ బియ్యానికి చెక్ పడుతుందని అధికారులు పేర్కొంటున్నారు. దొడ్డు రకం బియ్యం పంపిణీ చేయడంతో ఆ బియ్యాన్ని తినలేక పది రూపాయలకు కిలో చొప్పున బయటికి అమ్ముకోవడం అధికారులు వాటిని నిఘా పెట్టి సిజ్ చేయడం కేసులు బుక్ చేయడం సర్వసాధారణంగా జరుగుతుంది. సన్న బియ్యం పంపిణీ ద్వారా ప్రతి ఒక్కరు ఇంట్లో తినడానికి ఇష్టపడతారని లబ్దిదారులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం మార్కెట్లో నాణ్యమైన బియ్యం రూ.60 నుంచి 70 రూపాయల వరకు ధర పలుకుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో సైతం పండించిన కొత్తవి సన్నబియ్యం క్వింటాల్ రూ.5వేల నుండి రూ6వేల వరకు ధర పలుకుతుంది. ఉచితంగా రేషన్ కార్డు ద్వారా బియ్యం పంపిణీ చేస్తే మధ్యతరగతి కుటుంబాలకు డబ్బును ఆదా చేసినవారవుతారని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

SHRIRAM Finance
**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్, జెన్ 4/1, టీటీసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్డ్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, అరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టీటీసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారి దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని **22 మార్చి, 2025న** లాంఛనముగా స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| **1) వరుణ్ చౌదరి గోగినేని, తండ్రి: కృపాచంద్ గోగినేని,** వయస్సు: 27 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ప్లాట్ నెం: 297, రోడ్ నెం: 18, ఆలివ్ మౌంట్ స్కూల్ దగ్గర, నలంద నగర్, అత్తాపూర్ (గ్రా॥), రాజేంద్ర నగర్, (మం॥), ఎజి కాలనీ, హైదర్‌గూడ, కెవి రంగారెడ్డి-500048, బి/ఓ. చిరునామా-1, "వరుణ్ ఎంటర్‌టైన్‌మెంట్స్" యొక్క భాగస్వామి, నెం. పైన తెలిపిన నివాస చిరునామా వద్ద, బి/ఓ. చిరునామా-2: "ఎవర్‌గ్రీన్ క్రియేషన్స్" యొక్క భాగస్వామి, నెం. 45004, జనప్రియ ఉటోపియా, హైదర్‌గూడ, రాజేంద్ర నగర్, హైదరాబాద్-500048, 9515881909. **2) ఆశా జ్యోతి గోగినేని, భర్త: గోగినేని కృపాచంద్,** వయస్సు: 46 సంవత్సరాలు. వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ప్లాట్ నెం. 297, రోడ్ నెం: 18, ఆలివ్ మౌంట్ స్కూల్ దగ్గర, నలంద నగర్, అత్తాపూర్, హైదర్‌గూడ, కెవి రంగారెడ్డి-500048, బి/ఓ. "ఎవర్‌గ్రీన్ క్రియేషన్స్" యొక్క భాగస్వామి, నెం. 45004, జనప్రియ ఉటోపియా, హైదర్‌గూడ, రాజేంద్ర నగర్, హైదరాబాద్-500048, 9440877089. **3) గోగినేని కృపాచంద్, తండ్రి: ఎం పి గోగినేని @ అలియాస్ గోగినేని మధుసూధన ప్రసాద్,** వయస్సు: 54 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ప్లాట్ నెం: 297, రోడ్ నెం: 18, ఆలివ్ మౌంట్ స్కూల్ దగ్గర, నలంద నగర్, అత్తాపూర్, ఎజి కాలనీ, కెవి రంగారెడ్డి-500048, బి/ఓ: "వరుణ్ ఎంటర్‌టైన్‌మెంట్స్" యొక్క భాగస్వామి, పైన తెలిపిన నివాస చిరునామా వద్ద, 9440058050. **4) ఈశ్వర రావ్ నలమోతు, తండ్రి: రామనాథం నలమోతు @ అలియాస్ నలమోతు రామనాథం @ అలియాస్ నలమోతు రామానందం,** వయస్సు: 62 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇం.నెం. 3-6-200, ఫ్లాట్ నెం. 303, అరుణోదయ అపార్ట్‌మెంట్స్, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029, బి/ఓ. "అడ్వకేట్", సెల్ నెం: 9440683874. **5) జ్ఞాన జ్యోతి ఈశ్వర్ నలమోతు, భర్త: ఈశ్వరరావ్ నలమోతు:** వయస్సు: 56 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇం.నెం. 3-6-200, ఫ్లాట్ నెం. 303, అరుణోదయ అపార్ట్‌మెంట్స్, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029, 9640992079. ........రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | రూ. 24,86,132/- (రూపాయలు ఇరవై నాలుగు లక్షల ఎనభై ఆరు వేల నూట ముప్పై రెండు మాత్రమే) |

**స్థిరాస్తి యొక్క వివరణ: HMYTHTF2211300002 - స్థిరాస్తి యొక్క వివరణ:** ఆస్తి యజమాని పేరు: **శ్రీమతి జ్ఞాన జ్యోతి ఈశ్వర్ నలమోతు,** తనఖాపెట్టబడిన దస్తావేజు తేది: 01.12.2022, తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 3635/2022, హైదరాబాద్ (ఆర్.ఓ.) సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది. **ఐటం నెం. 1:** హైదరాబాద్, హిమాయత్‌నగర్ వద్ద 231.0 చ॥గ॥ల విస్తీర్ణములోని మున్సిపల్ నెం. 3-6-521/1 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** కామన్ ప్యాసేజ్, **పడమర వైపు:** పొరుగువారి ఆస్తి ఇం.నెం. 3-6-538 & 534, **ఉత్తరం వైపు:** శ్రీ సత్య అపార్ట్‌మెంట్స్‌లోని నెం. 3-6-521/2, **దక్షిణం వైపు:** నెం. 3-6-521/ఎ నవనీత్ గ్రామము. **ఐటం నెం. 2:** హైదరాబాద్, హిమాయత్‌నగర్ వద్ద జి.హెచ్.ఎం.సి. నెం. 3-6-521/1 ప్రాంగణంలో ఉన్న "ఘరోండా సూర్యోదయ అపార్ట్‌మెంట్స్"లో 231.0 చ॥గ॥ల నుండి 32.67 చ॥గ॥లు అనగా 14.14% అవిభాజ్యవాటా కలిగిన 2వ అంతస్తులో 747.0 చ॥అ॥ల ప్లింత్ ఏరియా విస్తీర్ణము గల ఫ్లాట్ నెం. 201, జి.హెచ్.ఎం.సి. నెం. 3-6-521/1/201, పిటిఐఎన్ నెం. 1090316954 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** ఖాళీ ప్రదేశం, **పడమర వైపు:** ఖాళీ ప్రదేశం, **ఉత్తరం వైపు:** స్టెయిర్‌కేస్/ఫ్లాట్ నెం. 202, **దక్షిణం వైపు:** పొరుగువారి ఆస్తి.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: హిమాయత్‌నగర్
తేది: 24.03.2025
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్


**PUBLIC NOTICE**
NOTICE are hereby given that the below mentioned Authorised Person are no longer affiliated as Authorised Person of Kotak Securities Limited.

| Authorised Person Name | Trade Name | Exchange Registration Numbers of Authorised Person | Address of Authorised Person |
|---|---|---|---|
| SANA SIVA KUMAR | SANA SIVA KUMAR | NSE - AP0291115891<br>BSE - AP01067301125000<br>MCX - 147162 | 24 150, Kummari Street, Narasannapeta, Srikakulam-532421 |
| GURUTHEJA MEKALA | GURUTHEJA MEKALA | NSE - AP0291565081<br>BSE - AP01067301160578 | 12 1 319 Anand Nagar, Bandlaguda Rangareddi, Hyderabad Andhra Pradesh, Hyderabad-500068 |
| SOURABH LUNIYA | SOURABH LUNIYA | NSE - AP0291563591<br>BSE - AP01067301157639 | 2 4 515 Patny, Building Ramgopal, Secunderabad, Hyderabad-500003 |
| RAVI KUMAR PARUPALLY | RAVI KUMAR PARUPALLY | NSE - AP0291092801 | 5-5-43/509 Prashanth Nagar Colony, Opposite To Ss Heavens Apartment Vanastalipuram, K V Rangareddy Ranga Reddy-500070 |
| J VENUGOPAL RAO | J VENUGOPAL RAO | NSE - AP0291114461<br>BSE - AP01067301122259<br>MCX - 145144<br>NCDEX - 124388 | 12 521 2 GM Plaza, 1st Floor CB Road, Tadipatri Anantapur, Tadipatri-515411 |
| NIRMALA DEVI AGARWAL | NIRMALA DEVI AGARWAL | NSE - AP0865004281<br>BSE - AP0106730132546<br>MCX - 56292 | No: 3-2-370 Beside Ramakrishna Hospital, Lane Nimboliadda Kachiguda, Station Road Hyderabad, Hyderabad-500027 |
| SHEETAL ANAND SHAH | SHEETAL ANAND SHAH | NSE - AP0865004601<br>BSE - AP0106730136597 | No; 4-3-275, Kothi Bank Street, Sulthan Bazar, Hyderabad, Hyderabad-500095 |
| JONNALA ANUSHA | JONNALA ANUSHA | NSE - AP0291562781 | Flat No 203 2nd Floor, Sri Sai Laxmi Residency Nagar, Buddha Nagar Boduppal, Hyderabad-500098 |
| VASAVI KOTHA | VASAVI KOTHA | NSE - AP0291561791<br>BSE - AP01067301158333<br>MCX - 161862 | Plot No 105 Akshara Sai Nilayam, Ground Flr Sri Sai Nagar, Kphb Colony Near Sai Baba Temple Behind JNTU, Hyderabad-500085 |
| NALLA RAJESH | NALLA RAJESH | NSE - AP086502881<br>BSE - AP01067301118356 | No: 4-2-332 Sri Sangameshwara Complex, Opp: Bus Deport Bodhan Nizamabad, Nizamabad-503185 |

Please note that above mention Authorised Person (AP) are no longer associated with us. Any person henceforth dealing with above mention AP should do so, at their own risk. Kotak Securities Ltd. shall not be liable for any such dealing. In case of any queries for the transactions till date, Investors are requested to inform Kotak Securities Ltd. within 15 days from the date of this notification, failing which it shall be deemed that there exists no queries against the above mentioned AP.

kotak Kotak Securities Kotak Securities Limited. Registered Office: 27 BKC, C 27, G Block, Bandra Kurla Complex, Bandra (E), Mumbai 400051. CIN: U99999MH1994PLC134051, Telephone No.: +22 43360000, Fax No.: +22 67132430. Website: www.kotak.com / www.kotaksecurities.com. Correspondence Address: Infinity IT Park, Bldg. No 21, Opp. Film City Road, A K Vaidya Marg, Malad (East), Mumbai 400097. Telephone No: 42856825. SEBI Registration No: INZ000200137(Member of NSE, BSE, MSE, MCX & NCDEX) , AMFI ARN 0164, PMS INP000000258 and Research Analyst INH000000586. NSDL/CDSL: : IN-DP-629-2021. Compliance Officer Details: Mr. Hiren Thakkar Call: 022-4285 8484, or Email: ks.compliance@kotak.com

# అన్నా క్యాంటీన్‌కి భారీ విరాళం..
### - సీఎం చంద్రబాబు స్పెషల్ ట్వీట్



**అనంతపురం, మార్చి 23(నినాదం న్యూస్) :** ప్రముఖ పారిశ్రామిక వేత్త నార్నే రంగారావు సతీమణి డాక్టర్ నార్నే శాంతారావు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా ఆమె.. అన్నా క్యాంటీన్ కు భారీ విరాళం అందజేశారు. దీనికి సంబంధించిన చెక్కును సీఎం చంద్రబాబుకు అందించారు. అన్నా క్యాంటీన్ కు విరాళం ఇవ్వడంలో చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి తనకు స్పూర్తి అని నార్నే శాంతారావు అన్నారు. దీనిపై చంద్రబాబు నాయుడు ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన.. ప్రముఖ పారిశ్రామిక వేత్త, ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ ఫౌండర్, చైర్మన్ నార్నే రంగారావు జ్ఞాపకార్థం.. ఆయన సతీమణి డాక్టర్ శాంతారావు నార్నే 'అన్న క్యాంటీన్'కు రూ.1,00,01,016 విరాళంగా అందజేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక 'అన్న క్యాంటీన్' తిరిగి ప్రారంభించిన సమయంలో నారా భువనేశ్వరి రూ. 1 కోటి విరాళంగా ఇచ్చి తనకు స్పూర్తి నింపారని డాక్టర్ శాంతారావు అన్నారని తెలిపారు. అనారోగ్యం కారణంగా చనిపోవడానికి ఒకరోజు ముందు రూ. 1 కోటి విరాళం అందించే విషయాన్ని నార్నే రంగారావు.. డాక్టర్ శాంతారావు గారికి గుర్తుచేశారని చెప్పారు.దీంతో ఆయన మరణానంతరం తన కుమార్తె, నార్నె ఎస్టేట్స్ డైరెక్టర్ (%చీుతీఅవ జుర్‌ఫ్వం ఐఱతీవచ్శీతీ%) అడుసుమిల్లి దీప (%ూంబంబఎశ్రీశ్రీఱ ఐవవజూుు%), వైట్ ఫీల్డ్ బయో ఎండీ అడుసుమిల్లి నరేష్ కుమార్‌తో కలిసి వచ్చి శాంతారావు ఈ విరాళాన్ని సీఈవో నార్నె గోకుల్ తోడ్పాటుతో రాష్ట్ర ప్రభుత్వానికి అందజేశారని వెల్లడించారు. పేదలకు రూ. 5 లకే అన్నం పెట్టాలనే ఆలోచనకు.. ఇలాంటి వారి మంచి మనసు ఎంతో దోహదం చేస్తుందని చంద్రబాబు అన్నారు. ఎంతో నిజాయితీగా, ఆదర్శంగా జీవితాన్ని గడిపిన నార్నే రంగారావు కాలం చేయడానికి ఒక రోజు ముందు కూడా అన్న క్యాంటీన్ విరాళం గురించి భార్యకు గుర్తు చేయడం వారి గొప్ప మనసుకు నిదర్శనమని కొనియాడారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఆయన చేసిన సేవలు స్మరించుకుంటూ.. అన్న క్యాంటీన్ కు విరాళం ఇచ్చిన వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు, అభినందనలు తెలుపుతున్నానని టీడీపీ

